# పత్రికా ప్రకటన

తేది.11.02.2018.

## కృష్ణా జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ వ్యవస్థాపకులు కీ॥శే. శ్రీ ముకుందరావు భౌతికఖాయాన్ని దర్శించి, నివాళి అర్పించిన పోలీస్ కమీషనర్ గారు

కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ వ్యస్థాపకులు మరియు రిటైర్డ్ ఎస్.ఆర్.ఆర్. కళాశాల ఆధ్యాపకులు కీ॥శే. శ్రీ బొప్పన ముకుందరావు (84) భౌతికకాయాన్ని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు దర్శించి, సంతాపాన్ని తెలియజేశారు. నగర పోలీస్ కమీషనర్ గారు ది.11.02.2018న మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి, గాయత్రీ నగర్, కంచుకోటవారి వీదిలోని ముకుందరావు గారి భౌతికకాయాన్ని దర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ ముకుందరావు గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, సీనియర్ సిటిజన్స్‌కు సంబంధించి పలు సమస్యల పరిష్కారంలో ఆయన కృషి చేశారని, అలాగే విజయవాడ పోలీస్ శాఖ వృద్ధ మిత్ర ద్వారా చేట్టిన పలు అవగాహన కార్యక్రమాల్లో ముకుందరావు గారు తోడ్పాటునందించారని పేర్కొన్నారు.

ప్రస్తుత సమాజంలో వృద్ధాప్యంలో ఉన్న వారి పిల్లలు ఉండికూడా వారు ఎక్కడో దూరప్రదేశాలలో ఉండటం మరియు కొంతమంది వారిని చూసుకోకపోవడం వలన నగరంలో దొంగతనాలు మరియు దోపిడిలు వృద్దులు ఉన్న ఇళ్ళలోనే ఎక్కువగా జరుగుతున్నాయి. వయోవృద్దులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వారు వారి బాదలను చెప్పుకోవడానికి సరైన ఆసరా లేక బాద పడుతున్నారు. ఇటువంటి ఇబ్బందులు వృద్దులు పడకూడదనే ఉద్దేశంతో ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ నగరంలో "వృద్ధమిత్ర కార్యక్రమాన్ని" ఏర్పాటు చేసిన విషయం విధితమే.

ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఇక ఇన్స్‌పెక్టర్ మరియు ఇద్దరు సిబ్బందితోటి వృద్దమిత్ర సెల్ ఏర్పాటు చేయడం జరిగింది. వారు ఆ స్టేషన్ పరిధిలో ఉన్న వృద్దులకు ఎటువంటి సహకారం కావాలన్నా అందిస్తుంటారు మరియు వారి ఫోన్ నెంబర్లను ఆ స్టేషన్ పరిధిలో ఉన్న వృద్దులకు ఇస్తారు. వృద్దులు తమకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వారు స్టేషన్‌కు వచ్చి వేచిఉండాల్సిన అవసరం లేకుండా కేవలం స్టేషన్‌కు లేదా వారికి ఇచ్చిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేసిన వెంటనే పోలీసులు వారి వద్దకు చేరుకుని వారి సమస్యలను పరిష్కరిస్తారు.

సమాజంలో వృద్ధుల సంక్షేమం వారి సమస్యల పరిష్కారం కోసం చేయూత నందించాలనే మహోన్నతమైన సంకల్పంతో పోలీస్ కమీషనర్ గారు ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన "వృద్ధమిత్ర" ద్వారా సీనియర్ సిటిజన్స్‌కు సంబంధించి చేపట్టిన పలు సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల్లో ముకుందరావు గారు పాల్గొన్ని పోలీస్ శాఖకు సహకారం అందించి, కృషి చేశారు.

1934వ సం॥లో జన్మించిన ముకుందరావు గారు హైస్కూల్ స్థాయి నుండి కళాశాల స్థాయివరకు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి, ఎస్.ఆర్.ఆర్. కళాశాలలో గణిత శాస్త్రం అధ్యాపకులుగా పదవీవిరమణ చేశారు. అనంతరం 1999 సం॥లో తన మిత్రులను కలుపుకుని కృష్ణాజిల్లా సినియర్ సిటిజన్స్ అసోషియేషన్‌ను తదనంతర కాలంలో ఏ.పి. సినియర్ సిటిజన్స్ సమాఖ్యను ప్రారంభించి, తద్వారా పలు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. సీనియర్ సిటిజన్స్‌కు పలు సేవా కార్యక్రమాలు అదే విధంగా దివ్యాంగులకు వితరణలు ఇవ్వడం ద్వారా దాతృత్వం చాటుకున్నారు. మృతి చెందిన అనంతరం కూడా తన దేహం సమాజంలో ఇతరులకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో నేత్రాలను అదే విధంగా పార్థీవ శరీరాన్ని దానం చేసిన మానవతావాది శ్రీ ముకుందరావు గారు.

శ్రీ ముకుందరావు గారి భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలియజేసిన వారిలో విజయవాడ లా & ఆర్డర్-1 డిసిపి శ్రీ డా॥ గజరావుభూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ సత్యానందం, తదితరులు ఉన్నారు.

--xx--